## ఇంటర్నేషనల్ థియేటర్ ఇన్స్టిట్యూట్ ITI

## వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ ది పెర్ఫార్మింగ్ ఆర్ట్స్

**మెసేజ్ ఫర్ వరల్డ్ థియేటర్ డే 2024-27 మార్చి**

**సందేశం రచయిత: జాన్ ఫోస్సె, నార్వే**

నార్వేయియన్ రచయిత, నాటక రచయిత

తెలుగు (Translation)

---

**జాన్ ఫోస్సె రచించిన ప్రపంచ నాటక దినోత్సవం సందేశం 2024**

**కళ అంటే శాంతి**

ప్రతి వ్యక్తి వైవిధ్యంగా ఉంటాడు , ఇంకా ప్రతి ఇతర వ్యక్తి లాగా కూడా ఉంటాడు. మనకు, కనిపించే బాహ్య రూపం ప్రతి ఒక్కరి నుండి భిన్నంగా ఉంటుంది, అయితే, అది అంతా బాగుంది, మంచిది, కానీ మనలో ప్రతి ఒక్కరి లోపల అంతర్లీనంగా కూడా ఏదో ఉంది, అది ఆ వ్యక్తికి మాత్రమే చెందినది-అది ఆ వ్యక్తి మాత్రమే. మనం దీనిని వారి ఆత్మ లేదా వారి మనస్సు అని పిలవవచ్చు. లేకపోతే మనం దానిని మాటలలో వర్ణన చేయకూడదని నిర్ణయించుకోవచ్చు, దానిని అలానే వదిలేద్దాం.

కానీ ఒకవైపు మనమందరం ఇతరుల కంటే భిన్నంగా ఉన్నప్పటికీ, మనం ఒకేలా కూడా ఉన్నాము. మనం ఏ భాష మాట్లాడినా, ఏ చర్మం రంగు ఉన్నా, ఏ జుట్టు రంగు ఉన్నా, దానితో సంబంధం లేకుండా ప్రపంచంలోని ప్రతి ప్రాంతానికి చెందిన ప్రజలు ప్రాథమికంగా ఒకేలా ఉంటారు.

ఇది ఒక వైరుధ్యం కావచ్చు : అంటే మనం ఒకే సమయంలో పూర్తిగా ఒకేలా మరియు పూర్తిగా భిన్నంగా ఉన్నాము. మన శరీరాన్ని మరియు ఆత్మను ఒక వారధిగా ఏర్పరచుకోవటంలో వ్యక్తి అంతర్గతంగా విరుద్ధంగా ఉండవచ్చు- అత్యంత భూసంబంధ ,కంటికి కనపడే స్పష్టమైన ఉనికిని ఇంకా ఏదో ఒక పదార్థము భూసంబంధమైన పరిమితులు, ఈ రెండిటినీ దాటి మనం విస్తరించి ఉంటాము.

కళ, అందమైన కళ, పూర్తిగా ప్రత్యేకమైన వాటిని విశ్వజనీనమైన వాటితో మిళితం చేయడానికి దానిని అద్భుతమైన మార్గంలో నడిపిస్తుంది. ఏది భిన్నంగా ఉంటుందో - ఏది విదేశీ అని మీరు అడగవచ్చు- ఇది

విశ్వవ్యాప్తమైనదిగా మనకు దీనిని అర్థం చేసకునే వీలు కల్పిస్తుంది. అలా చేయడం ద్వారా, కళ భాషలు, భౌగోళిక ప్రాంతాలు, దేశాల మధ్య సరిహద్దులను విచ్ఛిన్నం చేస్తుంది. ఇది ప్రతి ఒక్కరి వ్యక్తిగత లక్షణాలను మాత్రమే కాకుండా, మరొక కోణంలో, ప్రతి సమూహంలో ప్రజల వ్యక్తిగత లక్షణాలను, ఉదాహరణకు ప్రతి దేశాన్ని కూడా ఒకచోట కు చేరుస్తుంది.

కళ దీనిని వ్యత్యాసాలను సమాన స్థాయి కి చేర్చటానికి మరియు ప్రతిదీ ఒకేలా చేయడం ద్వారా చేయదు, కానీ, మరో విధంగా , ఏది మనకు భిన్నమైనది, విదేశీ లేదా పరాయిది ఏమిటో చూపించడం ద్వారా చేస్తుంది. మంచి కళలో ఖచ్చితంగా: ఏది పరాయిది, మనం పూర్తిగా అర్థం చేసుకోలేనిది కానీ అదే సమయంలో ఒక విధానంలో అర్థం చేసుకోగలిగేది ఉంటుంది. చెప్పాలంటే ఇందులో ఒక రహస్యం ఉంది. మనల్ని ఆకర్షించేది, తద్వారా మన పరిమితులను దాటి మనల్ని ముందుకు నడిపేది, అలా చేయడం వలన ఆధిపత్యాన్నిసృష్టిస్తుంది అలా కళ మొత్తం తనలో తాను ఉంటూ మనల్ని కూడా ముందుకు తీసుకువెళ్తుంది.

వైరుధ్యాలను ఒకచోట చేర్చడానికి ఇంతకంటే మంచి మార్గం నాకు తెలియదు. ప్రపంచంలో మనం చాలా తరచుగా చూసే హింసాత్మక సంఘర్షణల నుండి ఇది ఖచ్చితమైన వ్యతిరేక విధానం, ఏదైనా విదేశీ, ఏదైనా ప్రత్యేకమైన మరియు భిన్నమైన దానిని నిర్మూలించే విధ్వంసక ప్రలోభానికి కారణమవుతుంది , ఒక్కోసారి మన దగ్గర ఉన్న చాలా అమానవీయ ఆవిష్కరణల సాంకేతికతను తరచూ ఉపయోగిస్తుంది. ప్రపంచం లో ఉగ్రవాదం ఉంది. యుద్ధం ఉంది. ప్రజలకు జంతు మనస్తత్వం కూడా ఉంది, ఇతర , విదేశీ అనుభవాన్ని అర్థం చేసుకునే ప్రవృత్తితో నడిపిస్తుంది, మనోహరంగా ఉండే రహస్యం కంటే కూడా స్వంత ఉనికికి ముప్పుగా అనిపిస్తుంది.

ఈ విధంగా ప్రత్యేకత-మనమందరం చూడగలిగే వ్యత్యాసాలు-అదృశ్యమవుతాయి, సామూహిక సారూప్యతను ఏదైనా భిన్నమైనది ముప్పును నిర్మూలించాల్సిన అవసరం ఉన్నప్పుడు వాటిని మన వెనుక వదిలివేస్తున్నాయి.ఉదాహరణకు మతం లేదా రాజకీయ భావజాలంలో వ్యత్యాసం లేకుండా ఏమి చూస్తామో అదే ఓడించి నాశనం చేయవలసిన అవసరం ఉంది.

యుద్ధం అనేది మనందరిలో అంతర్లీనంగా, కొంత విభిన్నంగా ఉన్నదానికి వ్యతిరేకంగా చేసే యుద్ధం : ఏదో ప్రత్యేకమైనది మరియు ఇది కళకు వ్యతిరేకంగా, అన్ని కళలలో నిగూఢంగా ఉన్నదాని పట్ల వ్యతిరేకంగా చేసే ఒక యుద్ధం.

నేను ఇక్కడ కళ గురించి సాధారణ దృష్టితో మాట్లాడుతున్నాను, కానీ, ప్రత్యేకంగా రంగస్థలం లేదా నాటక రచన గురించి కాదు, కానీ అది ఎందుకంటే ,నేను చెప్పినట్లుగా, అన్ని మంచి కళలు, లోతుగా క్రిందికి, ఒకే విషయం చుట్టూ తిరుగుతాయి: పూర్తిగా ప్రత్యేకమైన, పూర్తిగా నిర్దిష్టమైనదిగా పరిగణిస్తూ దానిని

విశ్వవ్యాప్తం చేస్తాయి. ప్రత్యేకతను విశ్వవ్యాప్తం తో కళాత్మకంగా వ్యక్తీకరించడం ద్వారా ఏకం చేస్తూ: నిర్దిష్టతను సార్వత్రికతతో ఏకం చేయడం : దాని విశిష్టతను తొలగించకుండా, కానీ ఈ విశిష్టతను నొక్కిచెప్పడం, విదేశీ మరియు తెలియనిది స్పష్టంగా ప్రకాశించేలా చేస్తూ తెలియచేయటం.

యుద్ధం మరియు కళలు వ్యతిరేకం, యుద్ధం మరియు శాంతి విరుద్ధంగా ఉన్నట్లే-ఇది ఎంత అంటే అంత సులభం. కళ అంటే శాంతి.

**Original Message: Jon FOSSE,Norway**

**Translation from Norwanian to English: Damion Searls**

**Translation from English to Telugu: Dr.P.V.Radhika, Andhra Pradesh, INDIA.**